RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 16 | పేజీలు : 4 | సోమవారం 20 జూలై 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయి

- కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల భేటీ
- నీట్ వివాదంపై కేంద్రమంత్రి నడ్డాతో భేటీ
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్
- ఢిల్లీలో 'చలో సంసద్' ర్యాలీ… నిరసనకారులపై లాఠీఛార్జ్
- సమస్యను అంతర్గతంగా చర్చిస్తానని నడ్డా హామీ

## కోరలు చాస్తున్న పేదరికం

- పాకిస్థాన్‌ను చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం..
- పాకిస్థాన్‌లో ప్రమాదకర స్థాయికి చేరిన పేదరికం
- గడిచిన ఆరేళ్లలో 21.8శాతం నుంచి 28.9శాతానికి పెరిగిన వైనం
- పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లోనే ఎక్కువ ప్రభావం
- అధిక ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభాలే ప్రధాన కారణాలు
- వృద్ధి ఫలాలు సంపన్నులకే.. పేదలకు తప్పని కష్టాలు






## తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్‌కు
# కొత్త రూపు

నూతన వాహనాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు

రాష్ట్రవ్యాప్తంగా 500 నూతన వాహనాలతో సేవలు అందించనున్న ప్రభుత్వం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలకు ఉచిత, సురక్షిత రవాణా

జీపీఎస్, ఏసీ, సీట్ బెల్టుల వంటి ఆధునిక సౌకర్యాలతో వాహనాల రూపకల్పన

ఏటా సుమారు 2.75 లక్షల మంది బాలింతలకు ప్రయోజనం చేకూరనున్న అంచనా

**అమరావతి**

రాష్ట్రంలో మాతా–శిశు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం, 'తల్లీ–బిడ్డ ఎక్స్‌ప్రెస్' సేవలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు సురక్షితమైన, నాణ్యమైన రవాణా సౌకర్యం కల్పించేందుకు సిద్ధం చేసిన 500 నూతన వాహనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో పరిశీలించారు. వాహనాల రూపకల్పన, భద్రతా ప్రమా ణాలు, ప్రయాణికు లకు కల్పించిన సౌకర్యాలను సీఎం క్షు ణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా తల్లీబిడ్డల అవసరాలకు అనుగుణంగా వాహనాల్లో చేసిన మార్పులను అధికారులు ఆయనకు వివరించారు. ఈ సేవలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేలా వాహనాలపై రూపొందించిన బ్రాండింగ్ నమూనాలను పరిశీలించి, వాటికి ఆమోదం తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా 63 వేల పాఠశాలల్లో
# పోషకాహారం



ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు త్వరలోనే ముద్దగా లేని, చక్కటి స్టీమ్ రైస్ సరఫరా చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని అక్షయపాత్ర కిచెన్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలకు సరఫరా అవుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. అన్నం ముద్దగా వస్తుందన్న ఫిర్యాదులపై స్పందిస్తూ.. కొత్త బియ్యం సరఫరా కావడం వల్లే ఈ సమస్య తలెత్తుతుందని అక్షయపాత్ర సిబ్బంది మంత్రికి వివరించారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి.. అక్షయపాత్రకు సరఫరా అవుతున్న బియ్యం రకం, నాణ్యతకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు.
ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో అక్షయపాత్ర ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటు ఒక స్వచ్ఛంద సంస్థగా సమాజానికి వారు చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు.



## స్కైరూట్ విజయం వేళ..
## రాహుల్ వయసుపై ప్రధాని మోదీ చురకలు

- ప్రైవేట్ రాకెట్ ప్రయోగించిన యువతను ప్రశంసించిన ప్రధాని మోదీ
- రాహుల్ గాంధీ వయసును ఉద్దేశించి పరోక్షంగా సెటైర్లు
- స్కైరూట్ బృందం సగటు వయసు 28 అని వెల్లడి

## పేదవాడి చిరుకోరిక
# సొంత ఇల్లు



ఇందిరమ్మ రాజ్యంలోనే సొంత ఇల్లు సాకారం"

క్యూర్ పరిధిలో ఫ్లాట్ల కోసం రేపటి నుంచి దరఖాస్తులు..

సొంతింటి కోసం ఎదురుచూసే వారికి గుడ్‌న్యూస్..

కొత్తగా మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు..

**హైదరాబాద్**

పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. హైదరాబాద్‌లో నివసించే అల్పాదాయ వర్గాల కోసం క్యూర్ పరిధిలో ఎల్‌ఐజీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధికారికంగా శ్రీకారం చుట్టింది. ఇవాళ జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లతో పాటు స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకానికి సంబంధించిన దరఖాస్తు విధానం, అర్హతల వివరాలతో కూడిన అధికారిక బ్రోచర్‌ను మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదలకు అండగా నిలవాలనే లక్ష్యంతోనే ఈ ప్రాజెక్టును చేపట్టామని తెలిపారు. మొదటి విడతలో భాగంగా సొంత స్థలం ఉన్న వారికి 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామని.. ఇవి ఆగస్టు నాటికి 2 లక్షలకు పైగా పూర్తి కానున్నాయని తెలిపారు.

## ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం సాగుతోంది
### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**నల్లగొండ**



తమ కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం సాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశానికి సంబంధించి పదే పదే తప్పుడు ప్రచారం జరుగుతుందన్నారు.
కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసింది ఎవరి హయాంలో.. కూలింది ఎవరి హయాంలో అంటూ నిలదీశారు. నల్లగొండ రివ్యూ మీటింగ్‌లో ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ' వైఎస్సార్ హయాంలో ప్రాణహిత–చేవెళ్ళ ప్రాజెక్టును ప్రారంభించారు. తుమ్మడిహెట్టి నుంచి మేడిగడ్డకు బీఆర్ఎస్ కక్కుర్తి కారణంగా మార్చారు. కమీషన్ల కోసమే మేడగడ్డకు మార్చారు. తుమ్మడిహెట్టి వద్ద నీళ్లు లేవనేది అబద్ధం. 30 శాతం ఖర్చు చేశాక మార్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్, నిర్మాణంలో లోపం కారణంగానే కూలిపోయిందని జాతీయ స్థాయి నిపుణులే రిపోర్ట్ ఇచ్చారు' అని స్పష్టం చేశారు.



### విపక్షాల నిరసనలతో
## హోరెత్తిన పార్లమెంటు

- ఉభయసభలు నేటికి వాయిదా
- నీట్ లీక్‌పై విపక్షాల నిరసనలతో ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలు
- తీవ్ర గందరగోళం నడుమ ఉభయ సభలు రోజంతటికి వాయిదా
- నీట్ అంశాన్ని ప్రస్తావించకుండా మాట్లాడిన ప్రధాని మోదీ
- విద్యాశాఖ మంత్రి రాజీనామా కోరుతూ పార్లమెంట్ వద్ద ఆందోళనలు
- ఆగస్టు 13 వరకు 19 రోజుల పాటు కొనసాగనున్న సమావేశాలు

# జనంలోకి ఉషశ్రీ....
# జగన్ 2.0 సూపర్ యాప్
# లాంచింగ్!




.....వైయస్ఆర్సీపీ నాయకత్వాన్ని క్షేత్రస్థాయి కార్యకర్తల చెరువ.

..... జగన్ 2.0 సూపర్ డిజిటల్ యాప్.

.....జగన్ 2.0 సూపర్ యాప్ పోస్టర్ - క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించిన ఉషశ్రీ చరణ్.



సోమవారం 20 జూలై 2026

సీమ వార్త
సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా












# షైనింగ్ స్టార్‌లతో...
# పొలిటికల్ స్టార్‌లు!

**ప్రతిభను ప్రోత్సహించడమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి సవిత**

**షేనింగ్ స్టార్‌లకు ఘన సత్కారం.. మంత్రి సవిత చేతుల మీదుగా అవార్డుల ప్రదానం**

**పుట్టపర్తిలో 237 మంది షైనింగ్ స్టార్ విద్యార్థులకు రూ.47.40 లక్షల ప్రోత్సాహకాలు**

**పుట్టపర్తి జూలై 20 సీమ వార్త సాయంత్రం.**

విద్యార్థుల ప్రతిభను గుర్తించి మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత అన్నారు. పుట్టపర్తి మండలం జగరాజుపల్లి సమీపంలోని మహి శ్రీనివాస గార్డెన్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన షైనింగ్ స్టార్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జిల్లాలోని 32 మండలాల నుంచి ఎంపికైన 237 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు మొత్తం రూ.47.40 లక్షల నగదు ప్రోత్సాహకాలతో పాటు ప్రశంసా అవార్డులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకు విద్యార్థులే బలమైన పునాదని పేర్కొన్నారు. వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు.జిల్లా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడి రాష్ట్రస్థాయిలో ఉన్నత ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరిట్ ఆధారంగా ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు.డొక్కా సీతమ్మ' పథకం ద్వారా ఆకలి సమస్యను నివారించే చర్యలు చేపట్టామని, 'తల్లికి వందనం' పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు. ఈ నెల 22న సుమారు - మిగతా3లో



# గురు వాయూర్‌లో కేదార్నాథ్ స్వామితో రాయల్ మురళి

**అనంతపురం జూలై 20 సీమ వార్త సాయంత్రం.**

కేరళ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన గురు వాయిర్ శ్రీకృష్ణ టెంపుల్ ని సందర్శించిన శ్రీ శ్రీ భార్గవ రామ్ అగోర కేదార్నాథ్ స్వామీజీ ని అనంతపురంకి చెందిన టిడిపి రాష్ట్ర నాయకులు రాయల్ మురళి, కేశవ నాయుడు లు దర్శించుకున్నారు.

# జనం సమస్యలపై దృష్టి చూపాలి..!!



ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

అందిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

# మీరు ఆపితే మేము పూర్తి చేసాం!

....వైసీపీ నాయకులకు థ్యాంక్స్.. అసలు వాస్తవాలు చెబుతున్నారు

....హంద్రీనీవా ప్రాజెక్టు పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత

.....టీడీపీ నేతలతో కలిసి హంద్రీనీవా పర్యటనలో

....మీ హయాంలో ప్రాజెక్టులు ఆపితే.. మేము పూర్తి చేస్తున్నాం

.....రాయలసీమకు అసలైన ద్రోహి జగనేనన్న పరిటాల సునీత

..... కుంటి మద్ది లొ చెరువు ను సందర్శించిన... ఎమ్మెల్యే పరిటాల సునీత, టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, పరిటాల శ్రీరామ్.





**రామగిరి జులై 20 సీమ వార్త సాయంత్రం.**

హంద్రీనీవా ప్రాజెక్టు విషయంలో మా ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు అర్థమయ్యేలా చెబుతున్నారని.. ఇందుకు వైసీపీ నాయకులకు ధన్యవాదాలు తెలపాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. వైసీపీ చేపట్టిన ప్రాజెక్టుల యాత్రకు సమాధానంగా శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ చేపట్టిన హంద్రీనీవా సందర్శన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు - మిగతా3లో



సీమ వార్త సాయంకాలం
సోమవారం
20 జూలై 2026

## స్వర్గీయ పోలమ్మ దశదిన లో మంచూరు



**ప్రొద్దుటూరు జూలై 20 సీమ వార్త. సాయంత్రం.** మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాతృమూర్తి స్వర్గీయ పుట్టా పోలమ్మ దశదిన కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులుతో కలిసి బద్వేలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ పోలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ౘ పుట్టా మహేష్ ఏలూరు ఎంపీ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దివంగత పోలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బద్వేలు నియోజకవర్గం టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వర్గీయ పోలమ్మ గారికి నివాళులర్పించారు.

## పాటిల్ సురేష్ ను పరామర్శించిన వాసగిరి

....గుత్తి జనసేన పార్టీ పట్టణాధ్యక్షుడు శ్రీ పాటిల్ సురేష్ ని పరామర్శించిన గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ





**గుంతకల్లు జూలై 20 సీమ వార్త సాయంత్రం.** జనసేన పార్టీ గుత్తి పట్టణ అధ్యక్షుడు మరియు మాముడూరు సింగల్ విండో చైర్మన్ శ్రీ పాటిల్ సురేష్ ఉన్నట్టుండి బ్రెయిన్ సంబంధిత జబ్బుకు గురై, సర్జరీ నిమిత్తము హైదరాబాద్ సిటీ న్యూరో సెంటర్ లో ఉన్న ఆయనను పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్ తో మాట్లాడి అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని మీకు అన్ని రకాలుగా జనసేన పార్టీ మరియు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వాసగిరి మణికంఠ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ పట్టణ అధ్యక్షుడు శ్రీ బండి శేఖర్ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు శ్రీ పవర్ శేఖర్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గాజుల రాఘవేంద్ర, శ్రీ అమర్ తదితరులు పాల్గొన్నారు

## కూతురి బర్త్ డే కనుకగా...

## “బత్యాల” వారి వైద్య సేవలు.

.....గంగిరెడ్డిపల్లిలో ఉచిత వైద్య శిబిరం... స్వగ్రామ ప్రజలకు పాత్రికేయుని సేవలు.



**గోరంట్ల జూలై 20 సీమ వార్త సాయంత్రం.** శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ల తో పుట్టపర్తి మండలం ఎగువగంగిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆంధ్రప్రభ విలేకరి లక్ష్మీనారాయణ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా గంగిరెడ్డిపల్లికి చెందిన బత్యాల ఆంజనేయులు, నాగరాజు వెంకటరమణ రామకృష్ణ గోరంట్ల అన్నపూర్ణ మెస్ ఆదినారాయణ శ్రీనివాస గుప్తా ఆధ్వర్యంలో గంగిరెడ్డిపల్లి సచివాలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గంగిరెడ్డిపల్లి, దిగు చెరువు పల్లి, సాతార్లపల్లి, గంగిరెడ్డిపల్లి తండా, నవాబు కోట, చిన్నపల్లి తదితర గ్రామాల నుండి దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 18 మ...

## బాల యేసు విద్యార్థికి.....

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే షైనీ స్టార్ అవార్డు.



**హిందూపురం జులై 20 శుభవార్త సాయంత్రం.** ఇంటర్ మీడియట్ 2026 పబ్లిక్ పరీక్షల్లో ఎం.పి.సి గ్రూపులో 986 అత్యున్నత మార్కులు సాధించిన సత్యసాయి జిల్లా, బాలయేసు జూనియర్ కళాశాల హిందూపురం విద్యార్థిని కుమారి. ఎం. శ్రావణికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ తరపున బి.సి. సంక్షేమ, చేనేత శాఖ మంత్రి సవితమ్మ, పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ప్రభుత్వ విప్ పల్లె రఘునాథ రెడ్డి చేతుల మీదుగా బంగారు పతకం, 20 వేల చెక్, ప్రశంసా పత్రంతో “షైనీ స్టార్” అవార్డును తీసుకున్నది. ఇలాంటి , స్ఫూర్తిదాయకమైన అవార్డు అందుకున్న శ్రావణిని కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ ఎం. శౌరి రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించింది.

# మీరు ఆపితే మేము పూర్తి చేసాం..!!

-మొదటిపేజీ తరువాయి

ఆధ్వర్యంలో జరిగిన యాత్రలో ధర్మవరం టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తో పాటు ఇతర టీడీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలో హంద్రీనీవా నీటితో కళకళలాడుతున్న చెరువును పరిశీలించారు. స్థానికంగా ఉన్న రైతులతో వారు మాట్లాడారు. ఎప్పటి నుంచి నీరు వస్తున్నా యి.. ఎవరి హయాంలో మీకు మేలు జరిగిందన్నది ఆరా తీశారు. అలాగే హంద్రీనీవా కాలువ వెంబడి పర్యటన సాగిం ది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో పూర్తైన పనులు, దాని ఫలితాలను చూసేందుకు వచ్చిన వైసీపీ నాయకులకు కృతజ్ఞతలు చెప్పాలన్నారు. వారు వాస్తవాలేంటి అన్నది చూపిస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి లాంటి వారు అసలు నిజాలు చెప్పారన్నారు. వైసీపీ హయాంలో పోలవరంతో పాటు అనేక ప్రాజెక్టులు ఆగిపోయాయారన్నారు. ఎక్కడా తట్టెడు మట్టి ఎత్తకుండా నిలిపివేశారన్నారు. ఇందుకు సాక్ష్యం మా నియోజకవర్గంలోని పేరూరు ప్రాజెక్టేనన్నారు. పేరూరు డ్యాంకు కాలువ త్రవ్వడంతో పాటు సోమరవాండ్లపల్లి, పుట్టకనుమ రిజర్వాయర్ల నిర్మాణానికి చంద్రబాబు 804 కోట్ల నిధులు కేటాయించారన్నారు. 2018లో పనులు ప్రారంభించి.. భూ సేకరణ కూడా చేశామన్నారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ హయాంలో ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. ఇంతకంటే వైసీపీ చేతగాని తనానికి నిదర్శనం మరొకటి లేదన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి



అయ్యాకనే ప్రాజెక్టులన్నీ ముందుకు సాగుతున్నాయన్నారు. పేరూరు ప్రాజెక్టు పనులు కూడా మళ్లీ ప్రారంభించామన్నారు. మూడు రిజర్వాయర్లను పూర్తి చేస్తామన్నారు. హంద్రీనీవా ద్వారా రాప్తాడు, ధర్మవరం ప్రాంతంలో చెరువులు నింపామన్నారు. 45చెరువులు మరవలు పారాయని.. 142చెక్ డ్యాంలు నీటితో కళకళ లాడుతున్నాయన్నారు. అనంతపురం జిల్లా రైతులకు శాశ్వత సాగునీటి భరోసా కల్పించే దిశగా వేగంగా పనులు సాగుతున్నాయని.. గత ఏడాది రికార్డు స్థాయిలో 60 టీఎంసీలకు పైగా నీటిని తీసుకురావడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అటు కుప్పం – ఇటు మడకశిర వరకు నీళ్లు అందించామన్నారు. మడకశిర బ్రాంచ్ కెనాల్ పనులు ఇటీవల చేపట్టామని.. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ 750కోట్లతో పనులు కూడా ప్రారంభించారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే రాయలసీమకు న్యాయం జరుగుతుందన్నారు. రాయలసీమ ద్రోహి జగన్ అనే విషయాన్ని ఎవరూ మర్చిపోలేదన్నారు. రాజకీయ విమర్శలు, ప్రచారాల కంటే ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని.. హంద్రీనీవా పనులు ఎక్కడ నాసిరకంగా జరిగాయో చూపించాలని.. అలా చూపిస్తే అదే కాంట్రాక్టర్లతో మళ్లీ పనులు చేయిస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# షైనింగ్ స్టార్‌లతో...పొలిటికల్ స్టార్‌లు...!!






-మొదటిపేజీ తరువాయి

65 లక్షల మంది లబ్ధిదారులకు రూ.10 వేల కోట్లకు పైగా అందజేయనున్నట్లు తెలిపారు. 100 డేస్ యాక్షన్ ప్లాన్‌తో విద్యాశాఖలో మంచి ఫలితాలు సాధిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, సెల్‌ఫోన్లను అవసరమైన మేరకే వినియోగించాలని మంత్రి సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జనంలోకి ఉషశ్రీ....

# జగన్ 2.0 సూపర్ యాప్ లాంచింగ్..!!

**పరిగి జూలై 20 సీమ వార్త సాయంత్రం.** పెనుకొండ నియోజకవర్గం పరిగి మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నందు వైఎస్ఆర్ సీపీ అధినేత పార్టీ శ్రేణులు కోసం రూపొందించిన యాప్ ను నాయకులు, కార్యకర్తలతో కలిసి జగన్ 2.0” సూపర్ యాప్ పోస్టర్‌ను మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ గారు ఆవిష్కరించారు. బివైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై జరిగే దాడులు, వేధింపులు, అక్రమ కేసులు, ఇతర అరాచకాలకు సంబంధించిన వివరాలను ఈ యాప్‌లో నమోదు చేయడం ద్వారా పార్టీ నాయకత్వం వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. బిక్షేత్రస్థాయి కార్యకర్త నుంచి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు ప్రతి ఒక్కరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే శక్తివంతమైన డిజిటల్ ప్లాట్‌ఫామ్లో జగనన్న 2.0 సూపర్ యాప్ పనిచేస్తుందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల గొంతుకను అణచివేసే ప్రయత్నాలను తిప్పికొట్టడంతో పాటు, సమాచార మార్పిడి, ప్రజా సమస్యలు, పోలీసు, రాజకీయ వేధింపులపై డిజిటల్ డైరీ ద్వారా నేరుగా ఫిర్యాదు చేసే అవకాశాన్ని ఈ యాప్ కల్పిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల పరిధిలో ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, ప్రతి కార్యకర్త తప్పనిసరిగా జగనన్న 2.0 సూపర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉషశ్రీ



చరణ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనం సమస్యలపై దృష్టి చూపాలి..!!

**పుట్టపర్తి,జూలై,20 సీమ వార్త సాయంత్రం.**

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రా+=వా) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 421 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, డీఆర్ఓ కొండయ్య,ఎస్‌డిసి విజయ కుమారి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

సోమవారం
20 జూలై 2026

# జూలై 31న కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేయండి

**అమరాపురం జూలై 20 సీమవార్త సాయంత్రం** మండల కేంద్రంలో స్కీం వర్కర్లుగా పని చేసే యూనియన్ నాయకులు సిఐటియు మండల కార్యదర్శి మహబూబ్ ఖాన్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా సభ్యురాలు, ఆశా వర్కర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సౌభాగ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ ముఖ్య నాయకులు సౌభాగ్య, మహబూబ్ ఖాన్ లు మాట్లాడుతూ స్కీం వర్కర్లుగా పని చేసే కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాలు చెల్లింపుకై మరియు సెలవులు పర్మినెంట్ పని భారం తగ్గింపు పై ఈనెల 31న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ప్రభుత్వం మార్చి5న ప్రభుత్వం ఇచ్చిన హామీల సర్కులర్ మేరకు జీవో విడుదల చేయాలని ఆశా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు కనీస వేతనం 26,000 చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. 20 ఏళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు కనీస వేతనాలను చెల్లించడం లేదని కార్మికులుగా గుర్తించడం లేదని జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్ల సంఖ్యను పెంచకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని వారు ఆరోపించారు. దేశంలో మోడీ ప్రభుత్వం లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులను ఉలంగించినట్లు తక్షణం ప్రభుత్వం స్పందించి స్కీం వర్కర్ల గా పనిచేసే వివిధ శాఖల్లో ఉన్న కార్మికులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు .ఏపీ ఆశా వర్కర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పుట్టపర్తిలో నిర్వహించే జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్వాడి ఆశా వర్కర్ల యూనియన్ నాయకుల సమక్షంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడీ వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు నాగమణి, సెక్టర్ లీడర్లు రామక్క, లక్ష్మీదేవి, అనసూయమ్మ, సరస్వతి, అనసూయ, ఆశా వర్కర్ల మండల యూనియన్ అధ్యక్షురాలు మంజుల, జిల్లా ఆశ వర్కర్ల కమిటీ సభ్యురాలు హనుమక్క, లక్ష్మీదేవి, దేవమ్మ పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్సీకి వినతి

**మడకశిర జూలై 20 సీమ వార్త సాయంత్రం** ఏపీఎస్ఆర్టీసీ జేఏసీ నాయకులు కలిసి గుండుమల తిప్పేస్వామి మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కి ప్రధానమంత్రి విద్యుత్ బస్సులు గురించి సోమవారం వినతి పత్రం అందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపో సంఖ్య129 ప్రస్తుతం01/01/2020 ఉన్నవి. బస్సు షెడ్యూల్ సంఖ్య ఆర్టీసీ / హయ్యర్ 10,926 ఉన్నవి. ప్రస్తుతం10,025 ఉన్నవి ప్రస్తుతం డైలీ ఎర్నింగ్స్01/01/2020 13.30 కోట్లు ప్రస్తుతం ఉన్న డైలీ ఎర్నింగ్స్ 20.28 కోట్లు వస్తున్నది. మొత్తం రూట్ల సంఖ్య 10,926 01/01/2020 ప్రస్తుతం ఉన్న రూట్ ల సంఖ్య 3,348 ఉన్నవి. ప్రతిరోజు ప్రయాణికుల సంఖ్య31.91 లక్షలు 01/01/2020 ప్రస్తుతం ప్రతిరోజు ప్రయాణ్యం చేస్తున్న ప్రయాణికుల సంఖ్య 49 లక్షలు ప్రయాణం చేస్తున్నారు. ప్రస్తుతం సంస్థ నందు ఉన్న10,700 బస్సులను 2029 నాటికి పూర్తిగా ప్రైవేటు విద్యుత్ బస్సులుగా మార్పు చేయాలన్నది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానం. విద్యుత్ బస్సులను ప్రైవేట్ కంపెనీల ద్వారా నిర్వహించట వలన ఏ ఒక్క కేటగిరి సిబ్బందికి కానీ మరియు ఆర్టీసీ సొంత బస్సులు గానీ ఉండవు. అప్పుడు ప్రైవేట్ సంస్థల నిర్వాహన వలన మెరుగైన ప్రయాణ సౌకర్యాలకు అంతరాయం కలిగే అవకాశం ఉన్నది. ఏ చదువు లేకపోయినా ఆర్టీసీలో డ్రైవర్లుగా 10 వ తరగతి అర్హతతో కండక్టర్లుగా, ఐఐటి అర్హతతో గ్యారేజ్ సిబ్బందిగా గ్రామీణ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను శాశ్వతంగా స్రష్టి పలకటం అవుతుంది. మరి ముఖ్యంగా శతాబ్దాల చరిత్ర కలిగిన ఏపీఎస్ఆర్టీసీ బస్సు అనేది లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. ప్రభుత్వ హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలలో గ్రామీణ పెట్టండి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ఏకైక సంస్థ ఏపీఎస్ఆర్టీసీ ని కాపాడాలని రాష్ట్ర జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వంలోని కి విలీనం నుండి ఈనాటికీ దాదాపు 16 వేల పైబడి సిబ్బంది తగ్గారు. మణిపారం మోయలేని పరిస్థితిలో సంస్థ ఉంది. వివిధ కేటగిరిలలో రిక్రూట్మెంట్ వెంటనే పూర్తి చేయాలి. ఉద్యోగులకు రావాల్సిన 12వ వేతన సంఘం మూడు సంవత్సరాలు దాటి నా ఇంతవరకు కమిటీ వేయలేదు. పిఆర్సి కమిటీ వెంటనే వేయాలి. ఇంపీరియల్ రిలీఫ్ ఫండ్ వెంటనే ప్రకటించాలి, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను ఇవ్వాలి, లీవ్ ఎన్కాష్ మెంట్ వెంటనే చెల్లించాలి. రిటైర్డ్ అయిన సిబ్బందికి సకాలంలో గ్యాస్ ఏటీ లీవ్ ఎన్కాష్మెంట్ చెల్లించాలి. స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి, బస్సు పాసుల రాయితీలు , మరియు ఇతర రాయితీలు అమౌంట్ పూర్తిస్థాయిలో సంస్థకు ప్రభుత్వం చెల్లించాలి. మూసివేసిన విద్యాధరపురం , గుంటూరు -2, నెల్లూరు -2, మంగళం డిపో లను వెంటనే తెరిపించాలి. బదిలీ చేసిన సిబ్బందిని తిరిగి అదే డిపోలకు పంపాలి . రిటైర్డ్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు కనీస పెన్షన్ లేనందున వారికి అర్హత మేరకు వైట్ రేషన్ కార్డుతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలి. సంస్థ నందు అవుట్సోర్సింగ్ , ఆన్ కాల్, హయ్యర్ బస్ సిబ్బందికి కనీస వేతనాలు ఈపీఎఫ్, ఈ ఎస్, ఐ తదితర పథకాలు అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎన్. కరియప్ప, జి. ఎండీ. రఫీక్, టి. ప్రకాష్ నాయుడు, బి. గోపాల్. పి. ఎ న్. డి. నరసింహప్ప, పురుషోత్తం, గంగాధర, బి ఈశ్వరప్ప , జి మహిపాల్. బి శంకర్ నాయక్, జయరాం నాయక్, ఆతావుల్లా, వి. కే. మూర్తి, అధిక సంఖ్యలో పిటిడి ఉద్యోగులు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



## వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శనలో... చైర్మన్ గన్ని వీరాంజనేయులు.



**బద్వేల్ జూలై 20 సీమ వార్త.** మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని (ఏపీఓసీబీ )చైర్మన్ గన్ని వీరాంజనేయులు , బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మరియు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిచ్చయ్య మృతికి నివాళులర్పించిన మాజీ పట్టణ అధ్యక్షులు రాంబాబు



**బద్వేల్ జూలై 20 సీమ వార్త. సాయంత్రం** ఈరోజు మృతిచెందిన విషాదకర వార్త తెలుసుకున్న బద్వేల్ మాజీ మున్సిపాలిటీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు గారు వారి నరసింహపురం స్వగృహానికి వెళ్లి పిచ్చయ్య పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దివంగతుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన కొంకుల రాంబాబు వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ, దివంగత పిచ్చయ్యకు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## 12 ఏళ్లుగా పెరగని వేతనం

**జూలై 20 నుండి ఆందోళనకు సిద్ధమైన ఎంపీఇఓ లు**

**ఉద్యోగ భద్రత, ఇహెస్ కల్పించాలని వ్యవసాయ అధికారుల ఆందోళన**



**తాడిపత్రి జులై 20 సీమ వార్త సాయంత్రం :** గత 12 సంవత్సరాలుగా వ్యవసాయ శాఖలో మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ గా పనిచేస్తున్నామని, అయితే వేతనం పెంపు, ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆంధ్రప్రదేశ్ మల్టీ పర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. సోమవారం మండల వ్యవసాయ అధికారికి సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రూ. 12,000 జీతం, రూ. 3000 ఇన్సెంటివ్ మాత్రమే ఇస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం కింద కనీసం రూ. 35,000/- ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శాశ్వత ఉద్యోగ భద్రత, నాన్ శాంక్షన్ పోస్ట్ ను శాంక్షన్ పోస్ట్ గా మార్చాలని, ఇహెస్ హెల్త్ కార్డు, ప్రమాద బీమా, మహిళా ఉద్యోగినులకు చైల్డ్ కేర్ లీవ్ కల్పించాలని కోరారు. డిమాండ్లు పరిష్కరించకపోతే ఆగస్టు 20 నుండి 25 వరకు సహాయ నిరాకరణ చేస్తామని సంఘ నాయకులు హెచ్చరించారు.

## దస్తావేజుల లేఖరుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



**మడకశిర జులై 20 సీమ వార్త సాయంత్రం** పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ఆవరణంలో సోమవారము దస్తావేజుల లేఖలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వము నూతనంగా ప్రవేశపెట్టిన జీవో అని రద్దు చేయాలని, యథావిటిగా తమ లైసెన్సులు పునరుద్ధరించాలని కోరుతూ దస్తావేజుల లేఖరులు ధర్నా నిర్వహించారు. తాము దీనిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని ఉన్నది ఉన్నట్లుగా దీనిని రద్దు చేసినట్లయితే తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దస్తావేజుల లేఖరులు లోకేష్, ఆలప్ప, గోపి, ముస్తఫా, రామచంద్ర, ప్రవీణ్, సోము, రాము తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో సమావేశమైన సింగల్ విండో అధ్యక్షుడు గణేష్



**అమరాపురం జూలై 20 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రమైన అమరాపురం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతులతో మండల సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి రైతులకు సహకార సంఘం ద్వారా అందే పథకాలపై చర్చించారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు సహకార సంఘం ద్వారా అందించే వివిధ వ్యవసాయ రుణాలు మరియు రైతులకు అందించే ఎరువులు తత్ర కార్యక్రమాలపై రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, తక్షణ పరిష్కారం కోసం స్పందించారు. రైతుల సంక్షేమమే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల సింగిల్ విండో అధ్యక్షులు ఎన్. గణేష్ పేర్కొన్నారు.

## సీనియర్ వైకాపా నాయకులు మృతి పట్ల తీవ్ర సంతాపం



**మడకశిర జూలై 20 సీమ వార్త సాయంత్రం** వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కె సాయినాథ్ సోమవారం శివైక్యం పొందారు, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియచేసినా సమన్వయకర్త ఈరలక్కప్ప సి ఈ సి సభ్యులు మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఎస్ఇసి మెంబర్ వైసీ గోవర్ధన్ రెడ్డి, వారితో పాటు రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ, పట్టణ కన్వీనర్ ఓంకుమార్, పట్టణ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు రఘునందన్, పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు హరి, పట్టణ ప్రధాన కార్యదర్శి అక్కంపల్లి నాగభూషణ రెడ్డి, పట్టణ కార్యదర్శులు, సురంగాల నాగరాజు, నరసింహలు బి ఎల్ ఎ రాజారెడ్డి, మొదలగు వైఎస్ఆర్సిపి నాయకులు హాజరై నివాళులర్పించారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881